క్లుప్తంగా

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి



పొదిలిలో నిర్వహిస్తున్న ర్యాలీ

పొదిలి రూరల్: జమ్ము కశ్మీర్‌లో పహల్గాంలో పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ అన్నారు. గురువారం ఉగ్రదాడికి నిరసనగా పొదిలి పెద బస్టాండ్ నుంచి చిన బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముష్కరులు మత ద్వేషంతో హిందూ పర్యాటకులను కాల్చి చంపడం దారుణమన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఉగ్రవాదులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. దాడిలో మరణించిన వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై అపోహలు విడనాడాలి

పొదిలి రూరల్: పేద ముస్లింలకు మంచి చేసేందుకు ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు తీసుకొచ్చిందని, దీనిపై కొందరు భయాందోళనలు రేకెత్తిస్తున్నారని, ప్రజలు అటువంటి అపోహలు విడనాడాలని బీజేపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ అన్నారు. గురువారం పొదిలి సాయి కళ్యాణ మండలంలో వక్ఫ్ బిల్లు సవరణపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. బాజీ మాట్లాడుతూ వక్ఫ్ భూముల అభివృద్ధి కోసం చట్టబద్ధంగా ముందడుగు వేసిందని, ఎక్కడా స్వలాభాలు, రాజకీయ కోణాలు లేవన్నారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు చోటులేదని, కేవలం ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఇలాంటి తప్పుడు ప్రచారాలు ప్రతిపక్షాలు చేస్తున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసులు, ముస్లిం మైనార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు షబానా పాల్గొన్నారు.

26న మండల సర్వసభ్య సమావేశం

బేస్తవారిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 26వ తేదీ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఏవీ రంగనాయకులు తెలిపారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొనాలని కోరారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలన్నారు.

30న వెంకటేశ్వరస్వామి వార్షికోత్సవం

బేస్తవారిపేట: స్థానిక దరగ కొండపై త్రిలోక పుణ్యక్షేత్రంలో పద్మావతి వెంకటేశ్వరస్వామి ఆలయ 12వ వార్షికోత్సవాన్ని ఈ నెల 30వ తేదీ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం అభిషేకాలు, స్వామివారి కళ్యాణం, సుదర్శన యాగం నిర్వహించనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని గణేష్‌నగర్ సచివాలయ భవనం ఆవరణలో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. తహసీల్దార్ ఎం.అంజనేయరెడ్డి, కమిషనర్ ఐ.శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వరిగడ్డి దగ్ధం



దగ్ధమవుతున్న వరిగడ్డి

తర్లుపాడు: స్థానిక రైల్వేగేట్ సమీపంలో ట్రాక్టర్‌పై తీసుకెళ్తున్న వరిగడ్డికి కరెంటు తీగలు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ట్రాక్టర్ డ్రైవర్ అప్రమత్తమై ట్రాక్టర్‌లో ఉన్న గడ్డిని రోడ్డు పక్కన వేయడంతో ప్రమాదం తప్పింది. సుమారు 40 వేల రూపాయల విలువచేసే వరిగడ్డి దగ్ధమైంది. రైతుకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమణ కిశోర్



రమణ కిశోర్

పొదిలి రూరల్: పొదిలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంవీ రమణ కిశోర్, కార్యదర్శిగా ముల్లా ఖాదర్‌వలి ఎన్నికయ్యారు. గురువారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షునిగా రమణ కిశోర్‌ను, కార్యదర్శిగా తనను ఎన్నుకున్నట్లు ఖాదర్‌వలి తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎం.రాంబాబు, జి.పెద్దయ్య, మహిళా ప్రతినిధిగా పి.జ్ఞానకుమారి, సహాయ కార్యదర్శిగా ఉప్పు శ్రీహర్ష చక్రవర్తి, కోశాధికారిగా షేక్ జిలానీ, గాదె సుజాత, కల్చరల్ స్పోర్ట్స్ సెక్రటరీగా నాయబ్ రసూల్, మెంబరుగా డీవీ మహేష్‌బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాదులు శ్రీపతి శ్రీనివాసరావు, ఉడుముల లక్ష్మీరెడ్డి, సురేష్‌కుమార్, జి.సుబ్బారావు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి ప్రారంభం

- అడుగంటిన భూగర్భ జలాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మార్కాపురం:

రోజురోజుకూ వేసవి తీవ్రత ఎక్కువ కావడంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోతున్నాయి. మార్కాపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్య ప్రారంభమైంది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కొన్ని గ్రామాల్లో మాత్రమే ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ప్రతిపాదనలు పంపినా ఇంకా అనుమతి రాలేదు. దీంతో ఆయా గ్రామాల్లో ప్రజలు తాగు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు.

మార్కాపురం పట్టణంలో..

డివిజన్ కేంద్రం మార్కాపురం పట్టణంలోని 35 వార్డుల్లో సుమారు లక్ష జనాభా ఉన్నారు. దూపాడు వద్ద ఎస్ఎస్ ట్యాంకులో సాగర్ నీరు అడుగంటి పోవడంతో ప్రస్తుతం 6 రోజులకోసారి మార్కాపురం పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా చేస్తున్నారు. మరో వారం రోజుల్లో సాగర్ నీరు ఇంకా అడుగంటిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే శివారు ప్రాంతాలైన పీఎస్ కాలనీ, భగత్‌సింగ్ కాలనీ, ఎస్సీబీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో నీటి సమస్య తలెత్తడంతో మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. మరోవైపు మార్కాపురం చెరువులో కూడా నీరు రోజురోజుకూ అడుగంటి పోతోంది. పట్టణంలో మొత్తం 180 డీప్ బోర్లు ఉండగా చాలావరకు అరకొరగా పనిచేస్తున్నాయి. ఇళ్లలో మోటారు ఆన్ చేస్తే ఆగి ఆగి వస్తున్నాయి. ఈ నెలాఖరుకు చాలా బోర్లు ఒట్టిపోనున్నాయి. ఇక మార్కాపురం మండలంలో బిరుదులనరవ, రాజుపాలెం, రాయవరం, మన్నెంవారిపల్లి, మొద్దులపల్లి తదితర గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తింది. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీరు సరిపోవడం లేదు.



మొద్దులపల్లిలో ట్యాంకర్‌తో నీరు పట్టుకుంటున్న గ్రామస్తులు

పొదిలి టౌన్‌లో..

పొదిలి పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో నీటి సమస్య అధికంగా ఉంది. వేసవి పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో డీప్‌బోర్లు ఎండిపోయాయి. పోలేరమ్మ గుడి, ఆదాం నగర్, శ్రీపతి నగర్, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఏర్పడటంతో డ్రమ్ము 40 రూపాయలు, బబుల్ 15 రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల అక్కడ మహిళలు తాగునీటి సమస్యపై ఆందోళన చేపట్టారు.

- తర్లుపాడు మండలం పోతలపాడు, గానుగపెంట, కలుజువ్వలపాడు, తుమ్మలచెరువు, ఓబాయపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడింది.
- కొనకనమిట్ల మండలం ఒద్దిమడుగు, గనివెనపాడు, బసాపురం, పెదారికట్ల, అంబాపురం, బచ్చలకూరపాడు, మర్రిపాలెం, ఎదురాళ్లపాడు, నాగంపల్లి గ్రామాల్లో కూడా తాగునీటి సమస్య ఏర్పడింది.
- ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఇప్పటికే కొనకనమిట్ల మండలంలో మూడు పంచాయతీల్లో, మార్కాపురం మండలంలోని నాలుగు పంచాయతీల్లో, పొదిలి మండలంలోని 3 పంచాయతీల్లో, తర్లుపాడు మండలంలోని ఒక్క పంచాయతీలో మాత్రమే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నా ప్రజలకు సరిపోవడం లేదు. తాగు నీటి సమస్య తీవ్రంగా ఏర్పడటంతో మార్కాపురం పట్టణంలో ఆర్ఓ వాటర్ ప్లాంటు వద్ద బబుల్ 15 రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు.

రూ.40 లక్షలతో ప్రతిపాదనలు:
మార్కాపురం మున్సిపాలిటీలో తాగునీటి సమస్య నివారణకు 40 లక్షల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. వారం రోజుల్లో టెండరు ఫైనల్ అవుతుంది. వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తాం.
భూపాల్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ మార్కాపురం

నాలుగు గ్రామాల్లో ట్యాంకర్లతో నీరు సరఫరా:
మార్కాపురం మండలం తిప్పాయిపాలెం, బిరుదులనరవ, రాజుపాలెం, రాయవరం గ్రామాల్లో ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నాం. త్వరలో మిగిలిన గ్రామాలకు కూడా ట్యాంకర్ల ద్వార నీరు సరఫరా చేస్తాం.
నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, మార్కాపురం

ఉగ్రవాదుల దాడి హేయం

- మాజీ ఎమ్మెల్యే జంకె



జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని ఏపీఐఐసీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ఖండించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. కశ్మీర్‌లో పర్యాటక ప్రాంతమైన పెహల్గాంలో సందర్శనకు వచ్చిన పౌరులపై ఉగ్రమూకలు కాల్పులకు తెగబడటం పిరికిపంద చర్య అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం అందించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఇటువంటి దొంగ దాడులతో దేశ స్ఫూర్తిని చెదరగొట్టలేరని, ప్రజల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరన్నారు.

భూ యజమానుల నిర్వాకం

కురిచేడు: స్థానిక వినుకొండ రోడ్డులోని ఎస్ఎస్‌పీ కాలనీ– హెచ్‌పీ పెట్రోల్ బంకు మధ్యలో భూయజమానులు తరుచూ డ్రైనేజీకి మట్టి అడ్డుకట్ట వేస్తుండటంతో రోడ్డు బురదమయమై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని మురుగు ఈ డ్రైనేజీ నుంచి వెంగాయపాలెం బీసీ కాలనీ వద్ద వాగులోకి చేరుతుంది. భూములను రియల్ ఎస్టేట్‌గా మార్చుకునేందుకు డ్రైనేజీకి మట్టి అడ్డుకట్ట వేయడంతో మురుగు రోడ్డుపైకి చేరుతోంది. గతంలో అనేక సార్లు ఇలాగే చేయడంతో పడమర వీరాయపాలెం పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి బొరిగర్ల శివలక్ష్మి, జగన్‌మోహనరెడ్డిలు డ్రైనేజీకి అడ్డుకట్టగా ఉన్న మట్టిని తొలగించి మురుగు వెళ్లేలా చేశారు. మళ్లీ అడ్డుకట్ట వేయడంతో పంచాయతీ కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రభుత్వ డ్రైనేజీని ఆక్రమించేందుకు మళ్లీ డ్రైనేజీకి మట్టి అడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కురిచేడు: రాజీవ్ గాంధీ యూనివర్శిటీ 6 సంవత్సరాల బీటెక్ కోర్సులో 2025–26 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ వస్త్రాంనాయక్ తెలిపారు. పదో తరగతి పరీక్షల ఆధారంగా కోర్సులో నేరుగా చేరే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలోని నూజివీడు, ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయ), ఒంగోలు, శ్రీకాకుళంలో ప్రవేశాల కోసం ఈ నెల 27 నుంచి మే 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

కంభం: ప్రజల భాగస్వామ్యంతో స్థానిక పాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తాయని ఎంపీడీఓ వీరభద్రాచారి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పల్నాటి బోడయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధి హామీ వేతనదారులకు రోజువారీ వేతనం రూ.307 సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. మంచి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యాయలంలో ఉద్యోగులతో పాటు మహాత్మా గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి కార్యాలయ ఉద్యోగులకు వివరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శ్రీదేవి, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



కొనకనమిట్ల ఎంపీడీఓ కార్యాలయంలో..

ఉపాధి పనుల పరిశీలన

దొనకొండ: మండలంలోని ఇండ్లచెరువు, గంగదేవిపల్లి గ్రామాల్లో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గురువారం మార్కాపురం క్లస్టర్ ఏపీడీ నిర్మలాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కూలీలతో మాట్లాడుతూ కొలతల ప్రకారం పని చేసి రోజుకు ప్రభుత్వం ఇచ్చే రూ.307 కూలీ పొందాలని కోరారు. ఉపాధి కూలీలు ప్రతి ఒక్కరూ రూ.20 చెల్లించి ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (పీఎంఎస్‌బీవై) ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, ఏమైనా ప్రమాదం జరిగితే రూ.2 లక్షలు బీమా వర్తిస్తుందన్నారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన (పీఎంజేజేవై) ప్రతి ఒక్కరూ రూ.436 చెల్లిస్తే రూ.3 లక్షల బీమా వర్తిస్తుందని, కూలీలందరూ రెండు రోజుల్లోపు దరఖాస్తులు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌కు అందజేయాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం 5 గంటలకు వచ్చి పనులు చేసుకోవాలని సూచించారు. మండలంలో పశువుల నీటితొట్లను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. కూలీలకు బకాయిలు బుధవారం నుంచి జమ అవుతున్నాయని వివరించారు. గ్రామాల్లోని ఉపాధి కూలీలు పనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఏపీఓ కళ్యాణి, సిబ్బంది ఉన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న ఏపీడీ నిర్మలాదేవి

ఘనంగా సత్యసాయి ఆరాధన మహోత్సవాలు



అన్నదానం చేస్తున్న సేవా సమితి సభ్యులు

పెద్దదోర్నాల: సత్యసాయి బాబా 14వ ఆరాధన మహోత్సవాలు మండలంలో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని సత్యసాయి సత్సంగ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, తండులార్చన, నారాయణసేవ, నగర సంకీర్తన, కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీశైలం రోడ్డులోని సాయి సేవా మందిరంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

వైభవంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



భక్తులకు అన్నదానం

పెద్దారవీడు: మండలంలోని చట్లమిట్ల శిరిడీ సాయిబాబా మందిరంలో వార్షికోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు కల్లూరి చిన్న త్రిపురాంతకుడు ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజలు, ప్రాతఃకాల పూజలు, పుణ్యాహవాచనం, ప్రధాన కలశ స్థాపన, శ్రీ సాయి బాబాకు ప్రత్యేక పూజలు, జప హోమాదులు, క్షీరాభిషేకం, సహస్రనామ పుష్పార్చనలు, మంత్ర పుష్పం, సాయంత్రం సాయంకాల పూజలు, జపాదులు, స్వస్తి, హారతి, మంత్ర పుష్పం తదితర పూజలు చేశారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు భారీగా భక్తులకు అన్నదానం, సాయంత్రం పల్లకిలో ద్వారకామాయి బాబా విగ్రహం గ్రామం వీధుల్లో భక్తి పాటలతో భజనలు చేసుకుంటూ ఊరేగించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



చట్లమిట్లలో పల్లకిలో ఊరేగిస్తున్న సాయిబాబా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్

మార్కాపురం: పట్టణంలోని కంభం రోడ్డులో శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైఎస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందిరం తరఫున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యదర్శి గోపాలుని హరిహరరావు మాట్లాడుతూ ఏటా వేసవిలో మంచినీటి చలివేంద్రంతో పాటు బీదలకు వస్త్రదానం, పాదరక్షల పంపిణీ తదితర కార్యక్రమాలను ఆయా సందర్భాలను బట్టి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. అధ్యక్షుడు పేరం సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కరీంబాషా, సభ్యులు నాగేశ్వరరావు, విజయ్, సుబ్బారావు, ధూళిపాల మధు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

మార్కాపురం: ఉపాధి హామీ కూలీల సమస్యలు అధికారులు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ త్రివినాగ్ ఆదేశించారు. గురువారం జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని దరిమడుగులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి అనంతరం అక్కడి అధికారులతో మాట్లాడారు. పలుగు పార చేతబట్టి, చెట్లను కొట్టి, గుంతలు తవ్వి కూలీలను ఉత్సాహపరిచారు. వారికున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, నీడ తదితర సౌకర్యాలు కల్పించాలని, చేసిన పనికి సరిగ్గా కొలతలు తీసి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పశువుల నీటితొట్టిని పరిశీలించారు.



గుంత తొవ్వుతున్న సబ్ కలెక్టర్ త్రివినాగ్

ఇరసలగుండం సర్పంచ్‌కు సేవా పురస్కారం

కొనకనమిట్ల: మండంలంలోని ఇరసలగుండం సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు గోపిరెడ్డి ఓబులరెడ్డికి ఉత్తమ స్థానిక నాయకత్వ సేవా పురస్కారం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ స్వరాజ్య సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో సర్పంచ్ ఓబులరెడ్డికి ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజి చేతుల మీదుగా పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేయాలని సర్పంచ్ ఓబులరెడ్డికి బాలాజీ సూచించారు. తమ గ్రామ సర్పంచ్‌కు నాయకత్వ సేవా పురస్కారం రావటంపై ఎంపీటీసీ కరేటి నాగలక్ష్మి, కోటేశ్వరరావుతో పాటు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



సేవా పురస్కారం అందుకుంటున్న సర్పంచ్ ఓబులరెడ్డి

అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి

కొనకనమిట్ల: ప్రజాప్రతినిధులు మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణచైతన్య పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురష్కరించుకొని గురువారం మంగళగిరి సీకే కన్వెన్సన్ హాల్‌లో జరిగిన పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు పాల్గొన్నారు. జిల్లా నుండి కొనకనమిట్ల మండలాన్ని ఉత్తమ మండలంగా ఎంపిక చేసిన సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధిలో తీసుకోవాల్సిన అంశాలు వెల్లడించారు. ఉత్తమ మండలంగా కొనకనమిట్లను ఎంపిక చేసిన సందర్భంగా మండల ప్రజల తరపున కమిషనర్ కృష్ణచైతన్యకు ఎంపీపీ, జెడ్పీటీసీలు కృతజ్ఞతలు తెలిపారు.



ఎంపీపీ, జెడ్పీటీసీని అభినందిస్తున్న కృష్ణచైతన్య

భక్తిశ్రద్ధలతో సత్యసాయిబాబా ఆరాధన

గిద్దలూరు రూరల్: పట్టణంలోని రేడియోబావి సమీపంలో గల శ్రీ సత్యసాయిబాబా మందిరంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 14వ ఆరాధన మహోత్సవం సందర్భంగా గురువారం గాయత్రి యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సత్యసాయి మండల కన్వీనర్ ఎస్.అనంతరామయ్య ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఆలయంలో సామూహికంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యసాయిబాబా జీవిత చరిత్ర విశేషాల గురించి భక్తులకు వివరించారు. ఆరాధన మహోత్సవం సందర్భంగా గాయత్రి యజ్ఞం నిర్వహించడం వల్ల సకల దోషాలు తొలగి శుభాలు సంతరించుకుంటాయని వారు తెలిపారు.



యజ్ఞం చేస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పొదిలి రూరల్: ప్రజలు తాము నివాసం ఉంటున్న పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి అన్నారు. పొదిలి నగర పంచాయతీలోని బాప్టిస్టుపాలెం, చిన బస్టాండ్ మెయిన్ రోడ్డు, ఆంజనేయస్వామి టెంపుల్, మెయిన్ రోడ్డులోని హోటల్స్, బుగ్గచలం ఓహెచ్ఎస్ఆర్, పొదిలమ్మ నగరు పరిసరాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులు, వాటరు సప్లయ్ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధిగా డస్ట్ బిన్ డబ్బాలు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఖాళీ కొబ్బరి బోండాలు, తొట్టిలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. వ్యాపారులు దుకాణాల వద్ద చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డస్ట్‌బిన్‌లో మాత్రమే వేయాలన్నారు.



చెత్తపై సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్

భూగర్భ జలాల పెంపే లక్ష్యం



నీటి కుంటను తనిఖీ చేస్తున్న ఏపీవో మోషే

పుల్లలచెరువు: గ్రామాల్లో భూగర్భ జలాలు పెంపే లక్ష్యంగా రైతుల పొలాల్లో నీటి కుంటలు నిర్మిస్తున్నట్లు ఏపీవో మోషే తెలిపారు. గురువారం మండల కేంద్రంలో రైతులు ఏర్పాటు చేసుకున్న నీటి కుంటను తనిఖీ చేసి ఆయన మాట్లాడారు. మండలంలోని తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని, దాన్ని అధిగమించేందుకు వర్షాలు పడినప్పుడు రైతుల పొలాల్లో నీరు నిల్వ ఉండేలా ప్రభుత్వం మండలానికి 250 నీటి కుంటలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చిందని, తప్పనిసరిగా నీటి కుంటలు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి సిబ్బంది గ్రామాల్లో రైతులకు నీటి కుంటల ఉపయోగాలు తెలిపి వాటిని ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న ప్రతి వేతనదారుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రమాద బీమా చేయించుకోవాలని, దానిపై గ్రామాల్లో ఉండే ఉపాధి సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఉపాధి పనులు చేసేటప్పుడు కొలతల ప్రకారం పనులు చేస్తే రూ.307 వేతనం అందే అవకాశం ఉందని, ప్రతి వేతనదారుడు ప్రభుత్వ నియమాలు అనుసరించి పనులు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

క్లుప్తంగా

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి



పొదిలిలో నిర్వహిస్తున్న ర్యాలీ

పొదిలి రూరల్: జమ్ము కశ్మీర్‌లో పహల్గాంలో పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యకుడు షేక్ బాజీ అన్నారు. గురువారం ఉగ్రదాడికి నిరసనగా పొదిలి పెద బస్టాండ్ నుంచి చిన బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముష్కరులు మత ద్వేషంతో హిందూ పర్యాటకులను కాల్చి చంపడం దారుణమన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఉగ్రవాదులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. దాడిలో మరణించిన వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై అపోహలు విడనాడాలి

పొదిలి రూరల్: పేద ముస్లింలకు మంచి చేసేందుకు ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు తీసుకొచ్చిందని, దీనిపై కొందరు భయాందోళనలు రేకెత్తిస్తున్నారని, ప్రజలు అటువంటి అపోహలు విడనాడాలని బీజేపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ అన్నారు. గురువారం పొదిలి సాయి కళ్యాణ మండలంలో వక్ఫ్ బిల్లు సవరణపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. బాజీ మాట్లాడుతూ వక్ఫ్ భూముల అభివృద్ధి కోసం చట్టబద్ధంగా ముందడుగు వేసిందని, ఎక్కడా స్వలాభాలు, రాజకీయ కోణాలు లేవన్నారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు చోటులేదని, కేవలం ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఇలాంటి తప్పుడు ప్రచారాలు ప్రతిపక్షాలు చేస్తున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసులు, ముస్లిం మైనార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు షబానా పాల్గొన్నారు.

26న మండల సర్వసభ్య సమావేశం

బేస్తవారిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 26వ తేదీ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఏవీ రంగనాయకులు తెలిపారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొనాలని కోరారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలన్నారు.

30న వెంకటేశ్వరస్వామి వార్షికోత్సవం

బేస్తవారిపేట: స్థానిక దరగ కొండపై త్రిలోక పుణ్యక్షేత్రంలో పద్మావతి వెంకటేశ్వరస్వామి ఆలయ 12వ వార్షికోత్సవాన్ని ఈ నెల 30వ తేదీ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం అభిషేకాలు, స్వామివారి కళ్యాణం, సుదర్శన యాగం నిర్వహించనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని గణేష్‌నగర్ సచివాలయ భవనం ఆవరణలో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. తహసీల్దార్ ఎం.ఆంజనేయరెడ్డి, కమిషనర్ ఐ.శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వరిగడ్డి దగ్ధం



దగ్ధమవుతున్న వరిగడ్డి

తర్లుపాడు: స్థానిక రైల్వేగేట్ సమీపంలో ట్రాక్టర్‌పై తీసుకెళ్తున్న వరిగడ్డికి కరెంటు తీగలు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ట్రాక్టర్ డ్రైవర్ అప్రమత్తమై ట్రాక్టర్‌లో ఉన్న గడ్డిని రోడ్డు పక్కన వేయడంతో ప్రమాదం తప్పింది. సుమారు 40 వేల రూపాయల విలువచేసే వరిగడ్డి దగ్ధమైంది. రైతుకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమణ కిశోర్



రమణ కిశోర్

పొదిలి రూరల్: పొదిలి బార్ అసోసియషన్ అధ్యక్షుడిగా ఎంవీ రమణ కిశోర్, కార్యదర్శిగా ముల్లా ఖాదర్‌వలి ఎన్నికయ్యారు. గురువారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షునిగా రమణ కిశోర్‌ను, కార్యదర్శిగా తనను ఎన్నుకున్నట్లు ఖాదర్‌వలి తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎం.రాంబాబు, జి.పెద్దయ్య, మహిళా ప్రతినిధిగా పి.జ్ఞానకుమారి, సహాయ కార్యదర్శిగా ఉప్పు శ్రీహర్ష చక్రవర్తి, కోశాధికారిగా షేక్ జిలానీ, గాదె సుజాత, కల్చరల్ స్పోర్ట్స్ సెక్రటరీగా నాయబ్ రసూల్, మెంబరుగా డీవీ మహేష్‌బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాదులు శ్రీపతి శ్రీనివాసరావు, ఉడుముల లక్ష్మీరెడ్డి, సురేష్‌కుమార్, జి.సుబ్బారావు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి ప్రారంభం

- అడుగంటిన భూగర్భ జలాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మార్కాపురం:

రోజురోజుకూ వేసవి తీవ్రత ఎక్కువ కావడంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోతున్నాయి. మార్కాపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్య ప్రారంభమైంది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కొన్ని గ్రామాల్లో మాత్రమే ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ప్రతిపాదనలు పంపినా ఇంకా అనుమతి రాలేదు. దీంతో ఆయా గ్రామాల్లో ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు.

మార్కాపురం పట్టణంలో..

డివిజన్ కేంద్రం మార్కాపురం పట్టణంలోని 35 వార్డుల్లో సుమారు లక్ష జనాభా ఉన్నారు. దూపాడు వద్ద ఎస్ఎస్ ట్యాంకులో సాగర్ నీరు అడుగంటి పోవడంతో ప్రస్తుతం 6 రోజులకోసారి మార్కాపురం పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా చేస్తున్నారు. మరో వారం రోజుల్లో సాగర్ నీరు ఇంకా అడుగంటిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే శివారు ప్రాంతాలైన పీఎస్ కాలనీ, భగత్‌సింగ్ కాలనీ, ఎస్సీబీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో నీటి సమస్య తలెత్తడంతో మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. మరోవైపు మార్కాపురం చెరువులో కూడా నీరు రోజురోజుకూ అడుగంటిపోతోంది. పట్టణంలో మొత్తం 180 డీప్ బోర్లు ఉండగా చాలావరకు అరకొరగా పనిచేస్తున్నాయి. ఇళ్లలో మోటారు ఆన్ చేస్తే ఆగి ఆగి వస్తున్నాయి. ఈ నెలాఖరుకు చాలా బోర్లు ఒట్టిపోనున్నాయి. ఇక మార్కాపురం మండలంలో బిరుదులనరవ, రాజుపాలెం, రాయవరం, మన్నెంవారిపల్లి, మొద్దులపల్లి తదితర గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తింది. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీరు సరిపోవడం లేదు.



మొద్దులపల్లిలో ట్యాంకర్‌తో నీరు పట్టుకుంటున్న గ్రామస్తులు

పొదిలి టౌన్‌లో..

పొదిలి పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో నీటి సమస్య అధికంగా ఉంది. వేసవి పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో డీప్‌బోర్లు ఎండిపోయాయి. పోలేరమ్మ గుడి, ఆదాం నగర్, శ్రీపతి నగర్, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఏర్పడటంతో డ్రమ్ము 40 రూపాయలు, బబుల్ 15 రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల అక్కడ మహిళలు తాగునీటి సమస్యపై ఆందోళన చేపట్టారు.

- తర్లుపాడు మండలం పోతలపాడు, గానుగపెంట, కలుజువ్వలపాడు, తుమ్మలచెరువు, ఓబాయపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడింది.
- కొనకనమిట్ల మండలం ఒద్దిమడుగు, గనివెనపాడు, బసాపురం, పెదారికట్ల, అంబాపురం, బచ్చలకూరపాడు, మర్రిపాలెం, ఎదురాళ్లపాడు, నాగంపల్లి గ్రామాల్లో కూడా తాగునీటి సమస్య ఏర్పడింది.
- ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఇప్పటికే కొనకనమిట్ల మండలంలో మూడు పంచాయతీల్లో, మార్కాపురం మండలంలోని నాలుగు పంచాయతీల్లో, పొదిలి మండలంలోని 3 పంచాయతీల్లో, తర్లుపాడు మండలంలోని ఒక్క పంచాయతీలో మాత్రమే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నా ప్రజలకు సరిపోవడం లేదు. తాగు నీటి సమస్య తీవ్రంగా ఏర్పడటంతో మార్కాపురం పట్టణంలో ఆర్‌ఓ వాటర్ ప్లాంటు వద్ద బబుల్ 15 రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు.

రూ.40 లక్షలతో ప్రతిపాదనలు: మార్కాపురం మున్సిపాలిటీలో తాగునీటి సమస్య నివారణకు 40 లక్షల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. వారం రోజుల్లో టెండరు ఫైనల్ అవుతుంది. వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తాం.

భూపాల్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ మార్కాపురం

నాలుగు గ్రామాల్లో ట్యాంకర్లతో నీరు సరఫరా: మార్కాపురం మండలం తిప్పాయిపాలెం, బిరుదులనరవ, రాజుపాలెం, రాయవరం గ్రామాల్లో ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నాం. త్వరలో మిగిలిన గ్రామాలకు కూడా ట్యాంకర్ల ద్వార నీరు సరఫరా చేస్తాం.

నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, మార్కాపురం

ఉగ్రవాదుల దాడి హేయం

- మాజీ ఎమ్మెల్యే జంకె



జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని ఏపీఐఐసీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ఖండించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. కశ్మీర్‌లో పర్యాటక ప్రాంతమైన పెహల్గాంలో సందర్శనకు వచ్చిన పౌరులపై ఉగ్రమూకలు కాల్పులకు తెగబడటం పిరికిపంద చర్య అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం అందించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఇటువంటి దొంగ దాడులతో దేశ స్ఫూర్తిని చెదరగొట్టలేరని, ప్రజల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరన్నారు.

భూ యజమానుల నిర్వాకం

కురిచేడు: స్థానిక వినుకొండ రోడ్డులోని ఎస్ఎస్‌పీ కాలనీ– హెచ్‌పీ పెట్రోల్ బంకు మధ్యలో భూయజమానులు తరుచూ డ్రైనేజీకి మట్టి అడ్డుకట్ట వేస్తుండటంతో రోడ్డు బురదమయమై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని మురుగు ఈ డ్రైనేజీ నుంచి వెంగాయపాలెం బీసీ కాలనీ వద్ద వాగులోకి చేరుతుంది. భూములను రియల్ ఎస్టేట్‌గా మార్చుకునేందుకు డ్రైనేజీకి మట్టి అడ్డుకట్ట వేయడంతో మురుగు రోడ్డుపైకి చేరుతోంది. గతంలో అనేక సార్లు ఇలాగే చేయడంతో పడమర వీరాయపాలెం పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి బొరిగర్ల శివలక్ష్మి, జగన్‌మోహనరెడ్డిలు డ్రైనేజీకి అడ్డుకట్టగా ఉన్న మట్టిని తొలగించి మురుగు వెళ్లేలా చేశారు. మళ్లీ అడ్డుకట్ట వేయడంతో పంచాయతీ కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రభుత్వ డ్రైనేజీని ఆక్రమించేందుకు మళ్లీ డ్రైనేజీకి మట్టి అడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

కంభం: ప్రజల భాగస్వామ్యంతో స్థానిక పాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తాయని ఎంపీడీఓ వీరభద్రాచారి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పల్నాటి బోడయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధి హామీ వేతనదారులకు రోజువారీ వేతనం రూ.307 సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. మంచి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాయంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యాయలంలో ఉద్యోగులతో పాటు మహాత్మా గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి కార్యాలయ ఉద్యోగులకు వివరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శ్రీదేవి, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



కొనకనమిట్ల ఎంపీడీఓ కార్యాలయంలో..

ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కురిచేడు: రాజీవ్ గాంధీ యూనివర్శిటీ 6 సంవత్సరాల బీటెక్ కోర్సులో 2025–26 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ వస్త్రాంనాయక్ తెలిపారు. పదో తరగతి పరీక్షల ఆధారంగా కోర్సులో నేరుగా చేరే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలోని నూజివీడు, ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయ), ఒంగోలు, శ్రీకాకుళంలో ప్రవేశాల కోసం ఈ నెల 27 నుంచి మే 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

దొనకొండ: మండలంలోని ఇండ్లచెరువు, గంగదేవిపల్లి గ్రామాల్లో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గురువారం మార్కాపురం క్లస్టర్ ఏపీడీ నిర్మలాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కూలీలతో మాట్లాడుతూ కొలతల ప్రకారం పని చేసి రోజుకు ప్రభుత్వం ఇచ్చే రూ.307 కూలీ పొందాలని కోరారు. ఉపాధి కూలీలు ప్రతి ఒక్కరూ రూ.20 చెల్లించి ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (పీఎంఎస్‌బీవై) ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, ఏమైనా ప్రమాదం జరిగితే రూ.2 లక్షలు బీమా వర్తిస్తుందన్నారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన (పీఎంజేజేవై) ప్రతి ఒక్కరూ రూ.436 చెల్లిస్తే రూ.3 లక్షల బీమా వర్తిస్తుందని, కూలీలందరూ రెండు రోజుల్లోపు దరఖాస్తులు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌కు అందజేయాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం 5 గంటలకు వచ్చి పనులు చేసుకోవాలని సూచించారు. మండలంలో పశువుల నీటితొట్లను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. కూలీలకు బకాయిలు బుధవారం నుంచి జమ అవుతున్నాయని వివరించారు. గ్రామాల్లోని ఉపాధి కూలీలు పనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఏపీఓ కళ్యాణి, సిబ్బంది ఉన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న ఏపీడీ నిరత్మలాదేవి

ఘనంగా సత్యసాయి ఆరాధన మహోత్సవాలు



అన్నదానం చేస్తున్న సేవా సమితి సభ్యులు

పెద్దదోర్నాల: సత్యసాయి బాబా 14వ ఆరాధన మహోత్సవాలు మండలంలో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని సత్యసాయి సత్సంగ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, తండులార్చన, నారాయణసేవ, నగర సంకీర్తన, కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీశైలం రోడ్డులోని సాయి సేవా మందిరంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

మార్కాపురం: ఉపాధి హామీ కూలీల సమస్యలు అధికారులు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ త్రివినాగ్ ఆదేశించారు. గురువారం జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని దరిమడుగులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి అనంతరం అక్కడి అధికారులతో మాట్లాడారు. పలుగు పార చేతబట్టి, చెట్లను కొట్టి, గుంతలు తవ్వి కూలీలను ఉత్సాహపరిచారు. వారికున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, నీడ తదితర సౌకర్యాలు కల్పించాలని, చేసిన పనికి సరిగ్గా కొలతలు తీసి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పశువుల నీటితొట్టిని పరిశీలించారు.



గుంత తొవ్వుతున్న సబ్ కలెక్టర్ త్రివినాగ్

ఇరసలగుండం సర్పంచ్‌కు సేవా పురస్కారం

కొనకనమిట్ల: మండలంలోని ఇరసలగుండం సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు గోపిరెడ్డి ఓబులరెడ్డికి ఉత్తమ స్థానిక నాయకత్వ సేవా పురస్కారం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ స్వరాజ్య సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో సర్పంచ్ ఓబులరెడ్డికి ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజి చేతుల మీదుగా పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేయాలని సర్పంచ్ ఓబులరెడ్డికి బాలాజీ సూచించారు. తమ గ్రామ సర్పంచ్‌కు నాయకత్వ సేవా పురస్కారం రావటంపై ఎంపీటీసీ కరేటి నాగలక్ష్మి, కోటేశ్వరరావుతో పాటు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



సేవా పురస్కారం అందుకుంటున్న సర్పంచ్ ఓబులరెడ్డి

అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి

కొనకనమిట్ల: ప్రజాప్రతినిధులు మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణచైతన్య పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురష్కరించుకొని గురువారం మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్‌లో జరిగిన పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు పాల్గొన్నారు. జిల్లా నుండి కొనకనమిట్ల మండలాన్ని ఉత్తమ మండలంగా ఎంపిక చేసిన సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధిలో తీసుకోవాల్సిన అంశాలు వెల్లడించారు. ఉత్తమ మండలంగా కొనకనమిట్లను ఎంపిక చేసిన సందర్భంగా మండల ప్రజల తరపున కమిషనర్ కృష్ణచైతన్యకు ఎంపీపీ, జెడ్పీటీసీలు కృతజ్ఞతలు తెలిపారు.



ఎంపీపీ, జెడ్పీటీసీని అభినందిస్తున్న కృష్ణచైతన్య

భక్తిశ్రద్ధలతో సత్యసాయిబాబా ఆరాధన

గిద్దలూరు రూరల్: పట్టణంలోని రేడియోబావి సమీపంలో గల శ్రీ సత్యసాయిబాబా మందిరంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 14వ ఆరాధన మహోత్సవం సందర్భంగా గురువారం గాయత్రి యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సత్యసాయి మండల కన్వీనర్ ఎస్.అనంతరామయ్య ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఆలయంలో సామూహికంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యసాయిబాబా జీవిత చరిత్ర విశేషాల గురించి భక్తులకు వివరించారు. ఆరాధన మహోత్సవం సందర్భంగా గాయత్రి యజ్ఞం నిర్వహించడం వల్ల సకల దోషాలు తొలగి శుభాలు సంతరించుకుంటాయని వారు తెలిపారు.



యజ్ఞం చేస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పొదిలి రూరల్: ప్రజలు తాము నివాసం ఉంటున్న పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి అన్నారు. పొదిలి నగర పంచాయతీలోని బాప్టిస్టుపాలెం, చిన బస్టాండ్ మెయిన్ రోడ్డు, ఆంజనేయస్వామి టెంపుల్, మెయిన్ రోడ్డులోని హోటల్స్, బుగ్గవలం ఓహెచ్ఎస్ఆర్, పొదిలమ్మ నగరు పరిసరాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులు, వాటరు సప్లయ్ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధిగా డస్ట్ బిన్ డబ్బాలు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఖాళీ కొబ్బరి బోండాలు, తొట్టిలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. వ్యాపారులు దుకాణాల వద్ద చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డస్ట్‌బిన్‌లో మాత్రమే వేయాలన్నారు.



చెత్తపై సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్

భూగర్భ జలాల పెంపే లక్ష్యం



నీటి కుంటను తనిఖీ చేస్తున్న ఏపీవో మోషే

పుల్లలచెరువు: గ్రామాల్లో భూగర్భ జలాలు పెంపే లక్ష్యంగా రైతుల పొలాల్లో నీటి కుంటలు నిర్మిస్తున్నట్లు ఏపీవో మోషే తెలిపారు. గురువారం మండల కేంద్రంలో రైతులు ఏర్పాటు చేసుకున్న నీటి కుంటను తనిఖీ చేసి ఆయన మాట్లాడారు. మండలంలోని తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని, దాన్ని అధిగమించేందుకు వర్షాలు పడినప్పుడు రైతుల పొలాల్లో నీరు నిల్వ ఉండేలా ప్రభుత్వం మండలానికి 250 నీటి కుంటలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చిందని, తప్పనిసరిగా నీటి కుంటలు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి సిబ్బంది గ్రామాల్లో రైతులకు నీటి కుంటల ఉపయోగాలు తెలిపి వాటిని ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న ప్రతి వేతనదారుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రమాద బీమా చేయించుకోవాలని, దానిపై గ్రామాల్లో ఉండే ఉపాధి సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఉపాధి పనులు చేసేటప్పుడు కొలతల ప్రకారం పనులు చేస్తే రూ.307 వేతనం అందే అవకాశం ఉందని, ప్రతి వేతనదారుడు ప్రభుత్వ నియమాలు అనుసరించి పనులు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

వైభవంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



భక్తులకు అన్నదానం

పెద్దారవీడు: మండలంలోని చట్లమిట్ల శిరిడీ సాయిబాబా మందిరంలో వార్షికోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు కల్లూరి చిన్న త్రిపురాంతకుడు ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజలు, ప్రాతఃకాల పూజలు, పుణ్యాహవాచనం, ప్రధాన కలశ స్థాపన, శ్రీ సాయి బాబాకు ప్రత్యేక పూజలు, జప హోమాదులు, క్షీరాభిషేకం, సహస్త్రనామ పుష్పార్చనలు, మంత్ర పుష్పం, సాయంత్రం సాయంకాల పూజలు, జపాదులు, స్వస్తి, హారతి, మంత్ర పుష్పం తదితర పూజలు చేశారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు భారీగా భక్తులకు అన్నదానం, సాయంత్రం పల్లకిలో ద్వారకామాయి బాబా విగ్రహం గ్రామం వీధుల్లో భక్తి పాటలతో భజనలు చేసుకుంటూ ఊరేగించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



చట్టమిట్లలో పల్లకిలో ఊరేగిస్తున్న సాయిబాబా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్

మార్కాపురం: పట్టణంలోని కంభం రోడ్డులో శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైఎస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందిరం తరఫున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యదర్శి గోపాలుని హరిహరరావు మాట్లాడుతూ ఏటా వేసవిలో మంచినీటి చలివేంద్రంతో పాటు బీదలకు వస్త్రదానం, పాదరక్షల పంపిణీ తదితర కార్యక్రమాలను ఆయా సందర్భాలను బట్టి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. అధ్యక్షుడు పేరం సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కరీంబాషా, సభ్యులు నాగేశ్వరరావు, విజయ్, సుబ్బారావు, ధూళిపాల మధు పాల్గొన్నారు.